
## అతిథి స్వగృహం ఆశ్రమం ఫౌండర్ మదర్ జయంతి వేడుకలు



**జనగామ, ఫిబ్రవరి 21 (క్విక్ టుడే న్యూస్):**

అతిథి స్వగృహం చిన్న పిల్లలు ఆశ్రమం ఫౌండర్ మదర్ మాస్టర్ జయంతి సందర్భంగా ఆశ్రమంలో నిర్వహించిన జయంతి వేడుకలలో మదర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి విద్యార్థులతో పాటలు డాన్స్ మరియు కరాటే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు సర్టిఫికెట్ బహుమతులు గా అందజేయడం జరిగింది. ఆశ్రమం వ్యవస్థాపకులు ప్రమీల మాట్లాడుతూ సందర్భం గా ఏదైనా కానీ మా ఆశ్రమంలో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న వివిధ ఫౌండేషన్ సభ్యులు మరియు డోనార్స్ అందరికీ పేరుపేరున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

## పండిత్ దిన్ దయాల్ ఉపాధ్యాయ ప్ర శిక్షణ మహా అభియాన్ కార్యక్రమం



**జనగామ, ఫిబ్రవరి 21 (క్విక్ టుడే న్యూస్):**

పండిత్ దిన్ దయాల్ ఉపాధ్యాయ ప్ర శిక్షణ మహా అభియాన్ కార్యక్రమం లో భాగంగా జనగామ జిల్లా అధ్యక్షులు సౌడారమేష్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ విచ్చేసి ప్ర శిక్షణ కార్యక్రమం గురుంచి వాటి విధి విధానాలను గురించి మాట్లాడుతు సైద్ధంతిక నిబద్ధతను పెంపొదించడము పార్టీ చరిత్ర మరియు అభివృద్ధి గురించి సమర్థులైన మరియు యోగ్యులైన కార్యకర్తలను తయారుచేయాలనీ కార్యకర్తల్లో సమాజము పట్ల సానుభూతి మరియు భాద్యతయుధ భావాన్ని మేల్కొలపాలని సూచించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్,రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు, సుభాష్,బళ్ళ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తోకల ఉమారాణి, అంజిరెడ్డి, భాగలానవీన్ రెడ్డి, జిల్లాఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## వేములపల్లి మండల బిజెపి నాయకుల ముందస్తు అరెస్టులు



**వేములపల్లి, పిబ్రవరి 21(క్విక్ టుడే )**

వేములపల్లి మండలంలో ని బిజెపి నాయకులను శనివారం తెల్లవారుజామున పోలీస్ లు ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ బీజేపీ మండల అధ్యక్షుడు పెదమామ భరత్ మాట్లాడుతూ మండలంలో యూరియా కొరతపై మరియు ఏఐ సమ్మిట్ లో యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రపంచ దేశాల ముందు భారత్ అవమానపడేలా చేసిన కార్యక్రమానికి నిరసనగా శనివారం గాంధీ భవన్ ముట్టడికి బిజెపి పిలుపునివ్వడం జరిగిందని ఈ సందర్భంగా గాంధీభవన్ ముట్టడికి వెళ్తున్న మా సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీస్ వారు ముందస్తు అరెస్టులుచేశారన్నరు. అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదు అని రాష్ట్ర ప్రభుత్వం యూరియాను అందించడంలో పూర్తిగా విఫలం చెందిందని దేశ ప్రధాని మోడీ ని అవమానపరిచే విధంగా, ప్రపంచ దేశాల ముందు కాంగ్రెస్ నాయకులు చేసిన తీరు దురదృష్టకరమని కాంగ్రెస్ నాయకులు దేశ అభివృద్ధిని చూసి తట్టుకోలేకపోతున్నారని ఏం చేయాలో తెలవక దేశ ప్రధానిని దేశాన్ని అవమానపరిచే విధంగా ప్రపంచ దేశాల ముందు సిగ్గుమాలిన చర్యలు దిగిందని ఆరోపించారు. అరెస్ట్ అయిన వారు బిజెపి మండల ఉపాధ్యక్షులు పెదమాం ప్రసాద్, బిజెపి యువ నాయకులు నిమ్మనగోటి మహేష్, ఇరుగుదిండ్ల నరేష్, పేరం విలేకర్, సతీష్, శివ ఉన్నారు.

# హుండీల లెక్కింపు ఎప్పుడు...?!

### కమిటీ సభ్యులు నైతికతను చాటుకుంటారా

**పినపాక ఆర్ సీ ఫిబ్రవరి21, (క్విక్ టు డే న్యూస్)**

తోగ్గూడెం మినీ మేడారం జాతర హుండీలను లెక్కించాల్సిన అవసరం ఉంది. మూడు రోజులు ఘనంగా నిర్వహిస్తారు. జాతర ఏర్పాట్ల కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి సమ్మక సారలమ్మ దేవాలయ ప్రాంగణం రంగు రంగుల కళాకాంతులతో ముస్తాబు



చేస్తారు. అలాగే భక్తుల కోసం జాతర పరిసర ప్రాంతాలలో టెండర్లు వేసి షాపులు పెట్టుకోవడానికి అనుమతిస్తారు. నియోజకవర్గంలోని 2 లక్షల 50వేల పైచిలుకు జనాభా,మూడు రోజుల జాతర లో సుమారు యాభై వేలనుంచి లక్షవరకు భక్తులు అమ్మ వార్లను దర్శించుకుంటారు. మూడు రోజుల జాతర ముగిసి, నెల రోజులు అవుతున్నా నేటి వరకు కమిటీ సభ్యులు కానుకలు,హుండీల ఆదాయం లెక్కించక పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అలాగే సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణం దుమ్ము ధూళి,చెత్తాచెదారంతో కనిపిస్తోంది. దైవ దర్శనం కోసం వచ్చే భక్తులుకు బండారి (పసుపు,కుంకుమలు) ఇచ్చే వారు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మణుగూరు శివాలయం మహాశివరాత్రి పండుగ జాతర సందర్భంగా స్వామి వారికి భక్తులిచ్చిన విరాళాలు,కానుకలు,హుండీల లెక్కింపు అందరి సమక్షంలో నిర్వహించి ఆదాయం



వివరాలు అందరికీ తెలియ జేస్తామని ప్రకటన కూడా విడుదల చేశారు. అయినా జాతర హుండీల లెక్కింపు చేయక పోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇప్పటి వరకు కమిటీ సభ్యులు సమ్మక్క సారక్క దేవాలయం దరిదాపులో ఏ ఒక్కరూ కనిపించకపోవడం ఆశ్చర్యం. అంతేకాకుండా కమిటీ సభ్య లెవరు కూడా కనిపించక పోవడం మరిన్నిఅనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటి కైనా స్పందించి తమ నైతిక తను చాటుకోవలని భక్తులు కోరుతున్నారు.

# పాలకుర్తి గురుకుల (వెలుగు) హాస్టల్‌ను సందర్శించిన పేరెంట్స్ కమిటీ

### ఇంటర్, పదవ తరగతి రిజల్ట్స్ లో జిల్లా లోనే మొదటి స్థానాన్ని తీసుకురావాలి పేరెంట్స్ కమిటీ చైర్మన్ జేరిపోతుల ఉపేందర్

**జనగామ, ఫిబ్రవరి 21 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రం లో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల(బాలికల)ను, శనివారం పేరెంట్స్ కమిటీ చైర్మన్ జేరిపోతుల ఉపేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ గురుకుల పేరెంట్స్ కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొంగరి నర్సయ్య, జిల్లా అధ్యక్షుడు సురేష్, కార్యదర్శి ఆడెపు మల్లయ్య. గుండె మల్లేష్ తదితరులు హాస్టల్ ను సందర్శించి, పిల్లలతో కలిసి భోజనం చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ స్వరూప తో కలిసి మాట్లాడుతూ రానున్న నెల రోజులు చాలా విలువందని, ఇంటర్ మీడియట్, పదవ తరగతి పిల్లలకు పరీక్షల సమయం కావడం వలన పిల్లలకు సరియైన సమయంలో శుచి, శుభ్రతో కూడుకున్న అల్పాహారం ఆహారం, సమయానికి అందించాలని, అలాగే హౌస్ మేడమ్స్ సబ్జెక్ట టీచర్స్ వారితో ఎక్కువ సమయం కేటాయించి, సబ్జెక్టు డౌట్స్ క్లియర్ చేయాలని కోరారు. ఇంటర్, పదవ తరగతి పరీక్ష లలో జిల్లా లోనే మొదటి స్థానం లో నిలవాన్నారు. ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులకు పేరెంట్స్ కమిటీ తరుపున ఇంటర్, పదవ తరగతి పిల్లలను పరీక్షల సమయంలో ఎవ్వరు కూడా తమ పిల్లలను ఇంటికి తీసుకువెళ్ళవద్దని, విజ్ఞప్తి చేశారు.





# దళిత స్వతంత్ర కౌన్సిలర్‌ను ఓటేయకుండా అడ్డుకోవడాన్ని ఖండిస్తున్నాం

### మంజులను కలిసి పరామర్శించిన ఎమ్మార్పీఎస్ బృందం

### అగ్రవర్ణానికి చెందిన మహిళ కౌన్సిలర్ అయితే ఇలాగే ప్రవర్తించి ఉండేవారా..?

### దళితులను తక్కువగా చూస్తూ అహంకారాన్ని ప్రదర్శిస్తే ఎవరిని వదిలిపెట్టం

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ



**జనగాం, ఫిబ్రవరి21 (క్విక్ టుడే న్యూస్):**



జనగామ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా దళిత స్వతంత్ర కౌన్సిలర్ సందుపట్ల మంజులను చైర్మన్ ఎన్నికకు ఓటు వేయకుండా అడ్డుకున్న నేపథ్యంలో వారి నిజ నిజాలను, అడ్డుకోవడానికి ముందు జరిగిన పరిణామాలను తెలుసుకోవడం కోసం ఈరోజు ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా నాయకుల బృందం మంజుల ఇంటికి వెళ్లి ఘటన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ... ఓటు వేసే హక్కును అడ్డుకోవడం వారి స్వేచ్ఛను భంగం కలిగించడమే కాకుండా ఎన్నికల నియమావళికి విఘాతం కలిగించడమే అని మండిపడ్డారు. ఎన్నికల కేంద్రంలో మీడియా, అధికార యంత్రాంగమంతా ఉన్నచోటూనే ఘటన జరగడం చూస్తే దళిత మహిళ అనే వివక్ష, చిన్నచూపే కనబడుతు న్నదని అక్కడ అగ్ర వర్ణానికి సంబంధించిన వేరే మహిళ ఉంటే ఇలా ప్రవర్తించి ఉండేవా రా అని ప్రశ్నించారు. ఎన్నికల కేంద్రంలో అధికారులు, మీడి యా సాక్షిగా జరిగిన ఘటనను ఎమ్మార్పీఎస్ పరంగా ఖండిసు _న్నామని అన్నారు. ఈ ఘటనలో వాస్తవ విషయాల పట్ల నిక్కచ్చిగా ఉండాలి, నిజాయితీగా పోరా డాలి కానీ జరగని అంశాలను కులం పేర ఆపాదిస్తే సమాజం లో మన కుల గౌరవాన్ని కూడా తగ్గించినట్టే అవుతుందని, వాస్తవ విషయాలను వివరిస్తూ ఆత్మగౌరవం విషయంలో ఎవరికి తగ్గకుండానే కొట్లాడాలని గుర్తు చేశారు. తమ రాజకీయాల కోసం ఒక దళిత మహిళ అని చూడకుండా చేయిని కిందికి లాగి దురసుగా ప్రవర్తించడం ఇబ్బందికి గురిచేసిందని అన్నారు. ఎవరి రాజకీయాలు, ఎత్తుగడలు వారికి ఉండవచ్చు కానీ పార్టీలు ఏవైనా తమ రాజకీయాల కోసం దళితులను తక్కువగా చూస్తూ అహంకారాన్ని ప్రదర్శిస్తే ఎవరిని వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ఈవిషయంలో ఒక దళిత మహిళ అనేది, అలాగే ఎన్నికల కేంద్రంలో ఉన్నామనేది మరచి చేతిని కిందికి లాగుతూ దురుసుగా ప్రవర్తించిన కౌన్సిలర్లు కరుణాకర్ రెడ్డి, పాండులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఇనుముల నర్సయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పైసా రాజశేఖర్ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగ, వి హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిర్రు నగేష్, ఎంఎస్పి జిల్లా నాయకులు గువ్వల రవి మాదిగ, వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం సోమరాజు, కంతి రాము మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### బైక్‌ను ఢీకొన్న కారు.. ఇద్దరు మృతి

**కరీంగనర్, ఫిబ్రవరి21 (క్విక్ టుడే న్యూస్):**

కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి రాజీవ్ రహదారిపై బైక్ ను కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో బైక్ పై వెళ్తోన్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. హుస్నాబాద్ నుంచి తోటపల్లికి వెళ్తుండగా కొత్తపల్లి దగ్గర ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనతో కాసేపు హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలో విటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. స్తానికుల సమాచారం తో ఘటనా స్తలానికి వచ్చిన పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులు అవదూత శ్రీనివాస్, శ్రీరామ రామచంద్రంగా గుర్తించారు. వీరిద్దరూ బొమ్మనపల్లి మండలం చిరుగుమామిడి గ్రామస్తులుగా గుర్తించారు పోలీసులు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంతో స్తానికులు శోకసంద్రంలో మునిగిపోయారు.

